కుంభమేళాలో ముమ్మారెడ్డి ప్రేమకుమార్



జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ కుటుంబ సభ్యులతో మహా కుంభమేళాకు వెళ్లారు. అక్కడ గురువారం గంగా, యమున, సరస్వతి సంగమంలో స్నానమాచరించి, ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి)



బెంగుళూర్ బిన్నీ మార్కెట్‌లో పర్యటిస్తున్న మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుష్పారెడ్డి

టూర్‌లో భరత్‌నగర్ మార్కెట్ కమిటీ సభ్యులు

- బెంగుళూర్ బిన్నీ మార్కెట్ పనితీరును తెలుసుకున్న సభ్యులు

బాలానగర్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి(భరత్‌నగర్) వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొండకింది పుష్పారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బెంగుళూరు మార్కెట్‌ల సందర్శనార్థం వెళ్లారు. బెంగుళూరులోని బిన్నీ మిల్స్ వెజిటబుల్ అండ్ ఫ్రూట్స్ మార్కెట్‌ను వారు సందర్శించి అక్కడి రైతులు, వ్యాపారుల పనితీరు, సమస్యల పరిష్కారం, మార్కెట్ అభివృద్ధి కోసం కమిటీ సభ్యులు, అధికారులు చేపడుతున్న చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం మార్కెట్ యార్డ్ జాయింట్ డైరెక్టర్ సుమతో సమావేశమై ఆమె సలహాలు, సూచనలు తీసుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.



బిన్నీ మార్కెట్ యార్డు జేడీ సుమతో సమావేశమైన భరత్‌నగర్ మార్కెట్ కమిటీ సభ్యులు

గంజాయి సేవిస్తూ పట్టుబడిన ముఠా

- డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ
- ఒక మహిళ, నలుగురు నిందితుల అరెస్టు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లో మిట్ట మధ్యాహ్నం గంజాయి సేవిస్తున్న ముఠాను మాదాపూర్ పోలీసులు పట్టుకున్నారు. ఒక మహిళ సహా.. ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారికి డ్రగ్స్ కిట్స్‌తో పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ వచ్చింది. దాంతో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపిన వివరాల ప్రకా రం.. ఖానామెట్‌లోని జీఆర్‌సీ (జి.రామచంద్రారెడ్డి) రెసిడెన్సీలో నివాసం ఉంటున్న అక్కిరెడ్డి వెంకటేష్ తన స్నేహితులతో కలిసి గంజాయి సేవిస్తున్నట్లు పోలీసులకు మధ్యాహ్నం సమాచారం అందింది. దాంతో ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం రంగంలోకి దిగి నిందితులు అక్కిరెడ్డి వెంకటేష్, పి. విజయరెడ్డి, ఎం.రాహుల్, ఎస్.శివకుమార్, ప్రియాంకరెడ్డిలను అదుపదులోకి తీసుకున్నారు. వారికి డ్రగ్స్ కిట్స్‌తో యూరిన్ పరీక్షలు నిర్వహించగా గంజాయి తీసుకున్నట్లు తేలింది. దాంతో వారిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. నిందితులందరూ నిజామాబాద్‌కు చెందిన వ్యక్తులు కాగా.. వారితో పట్టుబడ్డ మహిళ ప్రియాంకరెడ్డిది హైదరాబాద్‌గా గుర్తించామన్నారు. వారికి గంజాయి విక్రయించిన నిందితులు ఎవరు..? ఎక్కడి నుంచి గంజాయి తెస్తున్నారు..? ఎంతకాలంగా ఈ ముఠాకు విక్రయిస్తున్నారు..? వీరితో పాటు ఈ ముఠాలో ఇంకా ఎంతమంది ఉన్నారు..? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ప్రియాంకరెడ్డి గతంలోనూ గచ్చిబౌలి పరిధిలో డ్రగ్స్ తీసుకుంటూ ఎస్‌వోటీ పోలీసులకు చిక్కినట్లు తెలిసింది. ఆర్కిటెక్చర్‌గా చేస్తున్న ఆమె అప్పట్లో కొరియోగ్రాఫర్, వారి స్నేహితులతో కలిసి ఎండీఎంఏ డ్రగ్స్ తీసుకుంటుండగా.. సైబరాబాద్ ఎస్‌వోటీ, గచ్చిబౌలి పోలీసులు గతేడాది డిసెంబర్‌లో అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. కాగా.. ఇప్పుడు గంజాయి తీసుకుంటూ మాదాపూర్ చిక్కి అరెస్టయినట్లు ఆమె అని పోలీసులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ఇన్‌స్టాగ్రామ్‌లో యువతి పరిచయం...
యువకుడు అదృశ్యం

హైదర్‌నగర్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన ఓ వివాహిత కోసం కూకట్‌పల్లికి చెందిన ఓ యువకుడు ఇల్లు విడిచి వెళ్లిన ఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ ఫేజ్-4 బన్సీరాం కుమావల్ అనే వ్యక్తి తన కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. వీరి రెండవ కుమారుడు పవన్‌కుమావల్(21) ఈ నెల 6న ఇల్లు విడిచి వెళ్లాడు. ఇల్లు విడిచి వెళ్లిన రెండురోజుల తర్వాత కుటుంబ సభ్యులకు ఫోన్‌చేసి తనకు ఆరోగ్యం సరిగ్గా లేదని, పూణే నగరానికి దగ్గరలో గుర్తుతెలియని ప్రదేశంలో ఉన్నానని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. దీంతో తండ్రి బన్సీరాం కుమావల్ కొడుకు స్నేహితుల వద్ద విచారించాడు. పవన్‌కు ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వివాహితతో పరిచయం ఏర్పడిందని ఆమెకు ఓ కుమారుడు సైతం ఉన్నాడని, ఆ మహిళ కారణంగానే తమ కుమారుడు ఇల్లు విడిచి వెళ్లాడని తెలుసుకున్నారు. తమ కుమారుడి కోసం ఫోన్ చేసిన ప్రతిసారి సదరు మహిళ ఫోన్ ఆన్సర్ చేసి తమకు ఫోన్ చేయ్యవద్దని ఫోన్ చేస్తే పవన్‌ను చంపి తాను చస్తానని బెదిరిస్తుందని బన్సీరామ్ గురువారం కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీజ్ చేసినా డోంట్ కేర్

- అక్రమ నిర్మాణం అంటూ సీజ్
- సీజ్ తొలగించి నిర్మాణం పూర్తి
- అధికారుల చర్యలు శూన్యం



సీజ్ చేసిన భవనం, పూర్తయిన భవనం

హైదర్‌నగర్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.. నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామని జీహెచ్‌ఎంసీ, టౌన్ ప్లానింగ్ అధికారులు నిత్యం చెప్పేమాట. కానీ కొన్నిచోట్ల ఎలాంటి అనుమతులు లేకపోయినా చర్యలు తీసుకోకుండా నోటీసులు ఇచ్చి స్థానికుల ఫిర్యాదు మేరకు సదరు భవనాన్ని సీజ్‌చేసి మమ అనిపించుకుంటున్నారు. కొన్ని రోజుల తర్వాత నిర్మాణ దారులు సీజ్ చేసిన రిబ్బన్లు తొలగించి నిర్మాణం పూర్తిచేసి రంగులు సైతం వేశారు. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్ మధ్యలో హెచ్‌ఎంటీహిల్స్‌లో ఓ నిర్మాణ దారుడు నిర్మించిన భవనాన్ని సీజ్ చేసినా దాన్ని తీసివేసి నిర్మాణాన్ని పూర్తిచేశారు. హెచ్‌ఎంటీహిల్స్ ప్లాట్ నంబర్ 634లో సుమారు 300గజాలకు పైగా స్థలంలో ఓ నిర్మాణ దారుడు నిర్మాణం చేపట్టారు. ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్లలోని రెండు కాలనీల మధ్య స్థలం కావడంతో అక్కడ కొంత మిగులుగా ఉన్న స్థలాన్ని కూడా కలుపుకుని నిర్మాణం ప్రారంభించారు. సదరు ప్లాట్ స్థలం కంటే ఎక్కువ స్థలం ఉండటంతో అనుమతులు రావని నిర్ధారించుకుని నిర్మాణ దారుడు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్మాణం ప్రారంభించారు. అనుమతులు లేని కారణంగా నిర్మాణం చేస్తునందుకు అధికారులు సీజ్ చేశారు. కానీ పోస్టర్ రిబ్బలను తొలగించి నిర్మాణ దారుడు ప్రస్తుతం భవనం పూర్తిచేశారు. జీహెచ్‌ఎంసీ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోక పోవడం అనుమానాలు తావిస్తుంది. సీజ్ చేసిన వాటిని తొలగించి నిర్మాణాలు చేస్తే జీహెచ్‌ఎంసీ అధికారులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తారు. కానీ ఈ నిర్మాణం పూర్తి అవుతున్నా అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని కాలనీ వాసులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

కూకట్‌పల్లి నల్లచెరువులో మోటార్‌లతో తరలిస్తున్న నీరు





నీళ్లు లేక వెలవెల బోతున్న కూకట్‌పల్లి నల్లచెరువు

మరో ట్యాంక్‌బండ్‌లా తీర్చిదిద్దేలా

చెరువుల సుందరీకరణలో భాగంగా కూకట్‌పల్లి నల్లచెరువులో పనులు కొనసాగుతున్నాయి. చెరువులో ఉన్న నీటిని పూర్తిగా తొలగించి అందులో ఉన్న పూడిక మట్టిని తరలిస్తాం. చెరువు చుట్టు కట్టనిర్మాణం చేపట్టి మరో ట్యాంక్‌బండ్‌లా చెరువు సుందరీకరణకు కృషిచేస్తాం. హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ, జలమండలి, హైడ్రా అధికారుల సమన్వయంతో పనులు కొనసాగుతాయి.

- ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణ, కూకట్‌పల్లి

నల్లచెరువు సుందరీకరణకు శ్రీకారం

- మోటార్లతో నీటిని తరలిస్తున్న అధికారులు
- పట్టాదారులను గుర్తించే పనిలో రెవెన్యూ అధికారులు
- హైడ్రా అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతున్న పనులు

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): హైడ్రా ఈ పేరు చెబితేతే అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. గతంలో చెరువు శిఖం భూములు... ప్రభుత్వ భూములు ఏవైన సరే అలవోకగా నిర్మాణాలు చేపట్టి అమాయకులు కట్టబెట్టి కోట్లు గడించేవారు. కొంతకాలంగా హైడ్రా అధికారులు చెరువుల సుందరీకరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

చెరువుల అభివృద్ధిపై హైడ్రా దృష్టి

చెరువులు, కుంటలు పరిరక్షించే బాధ్యతలు చేపట్టిన హైడ్రా అధికారులు చెరువుల అభివృధిపై ప్రత్యేక దృష్టి సారించారు. హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ అధికారులు చెరువుల నిర్వహణ, చెరువుల పూడికతీత, ఫెన్సింగ్ పనులు చూస్తుండగా ఇరిగేషన్ అధికారులు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లు గుర్తించేపనిలో నిమగ్నమైనారు. మరోవైపు చెరువు శిఖంలో ఉన్న పట్టాదారులను గుర్తించే పనిలో రెవెన్యూ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

చెరువులో మురికినీరు కలవకుండా జలమండలి అధికారులు మురికినీరు నాలాలోకి మళ్లిస్తున్నారు

మోటార్లతో నీరు తరలింపు..

కొద్ది రోజుల నుంచే నల్ల చెరువులో అధికారులు నీటిని మోటార్లతో తరలించే పనిలో అధికారులు నిమగ్నమైనారు. 5 మోటార్‌లతో చెరువులో ఉన్న నీటిని సమీపంలో ఉన్న మ్యాన్‌హోల్‌లకు నీటిని తరలిస్తున్నారు. మరో రెండు మూడు రోజుల పాటు నీటి తొలగింపు పనులు కొనసాగుతాయనీ సంబంధిత అధికారుల ధ్రువీకరించారు.

100కు పైగా పట్టాదారులు

కూకట్‌పల్లి నల్లచెరువులో సర్వే పనులు కొనసాగుతున్నాయి. కొద్ది రోజులుగా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లకు సంబంధించిన సర్వే చేశాం. 7.33 ఎకరాలలో చెరువు విస్తరించి ఉంది. శిఖంలో సుమారు 100 వరకు పట్టాదారులు ఉన్నట్లు ఇప్పటికే గుర్తించాం. పూర్తి వివరాలు త్వరలో అందజేస్తాం.

- సర్వేయర్ పునర్వసు



వివరాలు సేకరిస్తున్న రెవెన్యూ అధికారులు (ఫైల్)

పదవులు దర్పానికి కాదు.. ప్రజాసేవకు వినియోగించాలి

కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్

బాలానగర్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): పదవులను దక్కించుకున్న వారు కేవలం పదవులకే పరిమితం కాకుండా అభివృద్ధికి కృషి చేస్తూ ప్రభుత్వ ఫలాలు పేద ప్రజలకు అందేలా చూడాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ పార్టీ శ్రేణులకు సూచించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎం.డీ. సలీం బాలానగర్ పార్టీ కార్యాలయంలో బండిని కలిసి ఆయన చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ కట్టబెట్టిన పదవులను అధికార దర్పానికి వినియోగించుకుంటే ఉపయోగం లేదన్నారు. ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీని సొంత తల్లిలా భావించే యువరక్తం అవసరం అన్నారు. సీనియర్ నాయకుల సేవలను, సూచనలను వినియోగించుకుంటూనే, యువతకు పార్టీ పదవుల్లో అవకాశం కల్పిస్తే పార్టీ మరింత బలోపేతం కాగలదని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. యువతకు పార్టీలో అవకాశాలు కల్పించకపోవడం వల్లనే కూకట్‌పల్లిలో కాంగ్రెస్ అడ్రసు గల్లంతయ్యిందని తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధిష్టానం పార్టీ కోసం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎదురొడ్డి పోరాడే యువతకు అవకాశం కల్పించాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధూగౌడ్, నాయకులు అస్లాం, కిట్టు, భరత్, నరేందర్, రంగస్వామి, ప్రణతి, బాలరాజు, పర్వేజ్, వెంకటేశ్, తేమన్ తదితరులు పాల్గొన్నారు.



యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సలీంకు నియామక పత్రాన్ని అందజేస్తున్న బండి రమేష్‌తో యుగంధర్‌రెడ్డి

స్థలాల వేలం నిలపాలన్న పిటిషన్ కొట్టివేత

- హైకోర్టులో పిటిషన్ వేసిన వారికి రూ.10 వేల జరిమానా

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): చిన్న చిన్న స్థలాలను వేలం వేయకుండా చూడాలని కేపీహెచ్‌బీ 15వ ఫేజ్ హౌస్ అండ్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులకు హైకోర్టులో నిరాశే ఎదురైంది. జనవరి 24న హౌసింగ్ బోర్డు స్థలాల వేలం పాట సందర్భంగా 100 గజాల్లోపు ఉన్న స్థలాలను జీవో నంబర్-6 ప్రకారం పక్కన ఉన్న వారికే కేటాయించాలని ఉన్నా అధికారులు జీవోను సవరించి వేలం వేస్తున్నారని, 100 గజాల రోడ్డు మాస్టర్ ప్లాన్‌లో ఉన్నా 80 గజాల రోడ్డు చూపించి స్థలాలు అమ్మడంతో కొనుగోలు దారులు నష్టపోతారని హైకోర్టును ఆశ్రయించడంతో ఆ రోజు మధ్యాహ్నం వేలం కూడా ఆపేశారు. పలు వాయిదాల తర్వాత ఈ నెల 19న పిటిషనర్ సరైన వ్యాక్తి కాదంటూ హైకోర్టును ఆశ్రయించి సమయం వృథా చేశారని, అర్హులైన వారు కాకుండా అసోసియేషన్ కోర్టును ఆశ్రయించడం ఏంటని ప్రశ్నించింది. దీంతో ప్రజల తరఫున కోర్టును ఆశ్రయించిన వారికి రూ.10 వేలు జరిమానా విధించడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిందని చెప్పవచ్చు. ఎట్టకేలకు ప్రజలు ఓడిపోయారు.. అధికారులు గెలిచారని కేపీహెచ్‌బీలో ప్రజలు చర్చించుకుంటున్నారు. క్రమ పద్ధతిలో పోకుండా హడావుడిగా హైకోర్టును సంప్రదించడంతో ఇలా జరిగిందని, ఆయా స్థలాల పక్కనే ఉన్న నివాసితులు లేదా ప్లాట్ ఓనర్స్ విడివిగా వెళ్తే ప్రయోజనం ఉండేదంటున్నారు. దీంతో త్వరలోనే మిగిలిన ప్లాట్లకు వేలం వేసుకునేందుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అధికారులు భావిస్తున్నారు.

పది కోట్లతో అభివృద్ధి పనులు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దామరగిద్ద గోవర్ధన్ గౌడ్



ఇంటర్వ్యూ...

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి) : పట్టణ సుందరీకరణలో భాగంగా హెచ్‌ఎండీఏ నిధులతో కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో 10.55 కోట్ల వ్యయంతో చేపట్టిన పనుల్లో వేగం పెరిగింది. గ్రేటర్‌లో ఎక్కడ చూసినా రంగులు, బొమ్మలతో హడావుడి కనిపిస్తున్నా, కూకట్‌పల్లి సర్కిల్‌లో మాత్రం వాటికి దూరంగా ఉంటూ దీర్ఘకాలికంగా సమస్యలకు పరిష్కారం దిశగా పనులు సాగుతున్నాయని చెప్పవచ్చు. గురువారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో కూకట్‌పల్లి సర్కిల్ ఈఈ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) దామరగిద్ద గోవర్ధన్ గౌడ్ పలు విషయాలను వెల్లడించారు.

సర్కిల్ పరిధిలో అభివృద్ధి పనులు? నిధుల పరిస్థితి ఏంటి?

ఈఈ : హెచ్‌ఎండీఏ నుంచి 10.55లక్షలు నిధులు మంజూరయ్యాయి. వీటితో ఓల్డ్‌బోయిన్‌పల్లి, బాలానగర్, వివేకానందనగర్, ఆల్విన్ కాలనీ డివిజన్ల పరిధిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం. రెగ్యులర్‌గా సర్కిల్‌కు వచ్చే 50-60లక్షలతో రోడ్ల నిర్వాహణ చేపడుతున్నాం. భవిష్యత్తు అవసరాల నిమిత్తం ముందుగానే భారీగా నిధులు కేటాయించి పనులు చేపడుతున్నాం.

మల్టీపర్పస్/కమ్యూనిటీ హాళ్ల నిర్మాణంపై ఏమైనా దృష్టి సారిస్తున్నారా?

ఈఈ : సర్కిల్ పరిధిలో ప్రభుత్వ స్థలాలు అందుబాటులో లేవు. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధి పీజేఆర్‌నగర్‌లో రూ.2కోట్ల వ్యయంతో 1.5 ఎకరాల్లో జీ ప్లస్1తో పార్కుతో కూడిన మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ నిర్మాణంలో ఉంది. దీనికి పూర్తిస్థాయిలో సకల సౌకర్యాలు కల్పించాలంటే మరో రూ.2కోట్లు అవసరం.

చెరువు సుందరీకరణ పనులు ఎంత వరకు వచ్చాయి?

ఈఈ : ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధి హస్మత్‌పేట్ చెరువు సుందరీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. రూ.4.9కోట్లతో 3.2కి.మీ వాకింగ్ ట్రాక్ నిర్మాణం, ఇరిగేషన్‌శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన చోట బ్రిడ్జిల నిర్మాణం, సుందరీకరణ చేపడుతున్నాం. ఖర్చు ఎక్కువ అయినా దీన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో నిధుల కేటాయింపు జరిగింది.

క్రీడాకారులకు మీరిచ్చే ప్రాధాన్యం? పార్కుల అభివృద్ధిపై ఏమంటారు

ఈఈ : బాలానగర్ ఫ్లైఓవర్ కింద స్పోర్ట్స్ ఎరీనాను రూ.85లక్షలతో అభివృద్ధి చేశాం. త్వరలోనే టెండర్లు పిలిచి క్రీడాకారులకు అందుబాటులోకి తెస్తాం. ఆల్విన్‌కాలనీ డివిజన్ హెచ్‌ఎంటీ శాతవాహనగర్‌లో జీహెచ్‌ఎంసీ పార్కులో రూ.80లక్షలతో వాకింగ్ ట్రాక్, ఎల్లమ్మబండ పీజేఆర్‌నగర్‌లో కోటి రూపాయలతో చిల్డ్రన్స్ పార్కు అభివృద్ధి చేస్తున్నాం.

జంక్షన్ల అభివృద్ధిపై ఏమంటారు?

ఈఈ : పట్టణ సుందరీకరణలో భాగంగా జంక్షన్లను అభివృద్ధి చేయాలి. సర్కిల్ పరిధిలో స్థలం లేని కారణంగా చేయలేకపోయాం. మేము మాత్రం దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపాలని నిర్ణయించాం. అందులో భాగంగా వివేకానందనగర్ డివిజన్‌లో వివేకానంద విగ్రహం నుంచి రామాలయం వరకు రూ.100 లక్షలతో సెంట్రల్ మీడియన్ నిర్మించాం. రోడ్డు ప్రమాదాలను నివారించగలిగాం.

వరకట్న వేధింపులు.. వివాహిత ఆత్మహత్య



దీపిక (ఫైల్)

హైదర్‌నగర్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): వరకట్న వేధింపులు తాళలేక ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం... జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన అప్పాల వేణుగోపాల్‌తో హనుమకొండకు చెందిన కొసనం దీపిక(27)కు 2019లో పెద్దలు వివాహం జరిపించారు. ప్రస్తుతం వీరు తమ 13 నెలల కుమారుడితో కలిసి నిజాంపేట రోడ్డులోని నాగార్జున హోమ్స్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నా రు. వివాహమైన ఏడాది నుంచే దంపతుల మధ్య తరుచూ గొడవలు జరిగేవి. వివాహ సమయంలో వ్యాపారం చేసిన వేణుగోపాల్ తర్వాత ఏ పని చేయకుండా దీపికను వేధించాడని దీపికా తల్లిదండ్రులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మంగళవారం వేణుగోపాల్ బయటకు వెళ్లిన సమయంలో తలుపులు వేసుకున్న దీపిక సాయంత్రం ఆమె సోదరుడు తన చెక్‌బుక్ కోసం వచ్చి తలుపు కొట్టగా గది లోపల నుంచి పిల్లవాడు ఏడుస్తున్నట్లు చప్పుడు తప్ప మరే స్పందన లేకపోవడంతో తలుపులు పగలగొట్టి చూసే సరికి దీపిక బెడ్‌రూంలో చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని కనిపించింది. వెంటనే కేపీహెచ్‌బీ పోలీసులకు సమాచారం అందించారు. వారు సంఘటన స్థలాన్ని చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. తమ కుమార్తెను అదనపు కట్నం కోసం వేణుగోపాల్ తరుచూ వేధించడంతోనే ఆత్మహత్యకు పాల్పడిందని దీపిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేశారు. గురువారం నిందితుడు వేణుగోపాల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం..

చాదర్‌ఘాట్, ఫిబ్రవరి 20(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని చాదర్‌ఘాట్ పోలీసులు గురువారం కనుగొన్నారు. చాదర్‌ఘాట్‌లోని గ్యాస్ స్టేషన్ వద్ద వ్యక్తి పడి ఉన్నట్లుగా స్థానికుల సమాచారం మేరకు చాదర్‌ఘాట్ పోలీసులు హుటాహుటిన చేరుకున్నారు. అనంతరం పరిశీలించగా వ్యక్తి అప్పటికే మృతిచెంది ఉన్నాడన్నారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మృతుడు 40 నుంచి 45 ఏళ్ల కలిగి ఉంటాడని తెలిపారు. మృతుడికి సంబంధించిన కుటుంబీకులు, బంధువులెవరైనా గుర్తించిన వెంటనే చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కేసు దర్యాప్తు చేస్తున్న ఎస్‌ఐ తిరుపతి తెలిపారు.

కులగణనకు స్పందన కరువు

వార్డు కార్యాలయాల్లో స్వీకరిస్తున్న దరఖాస్తులు

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 20(ఆంధ్రజ్యోతి): కులగణనలో చాల ఇళ్లలో సర్వే నిర్వహించలేదని ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రెండో విడత కులగణనకు అవకాశం కల్పించింది. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రెండో విడత కులగణన రాష్ట్ర మంతటా ప్రారంభించిన సంగతి తెలిసిందే. కూకట్‌పల్లి పరిధిలోని కూకట్‌పల్లి, మూసాపేట డివిజన్ పరిధిలో కులగణనకు మాత్రం జనాలు పెద్దగా స్పందించడం లేదు. దీనికి తోడు మున్సిపల్ అధికారులు బీసీ కులగణనపై ప్రజలకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమైయ్యారంటూ పలువురు గగ్గోలు పెడుతున్నారు. మొదటిసారి నిర్వహించిన కులగణన సర్వేలో ఇళ్లలకు తాళాలు వేసి ఉన్న ఇళ్లు, సర్వేలో తమ వ్యక్తిగత సమాచారం ఇవ్వడానికి ఆసక్తి లేని వారి ఇళ్లలో సర్వే చేయాడానికి ప్రభుత్వం మరోమారు అవకాశం కల్పించింది.



కూకట్‌పల్లి వార్డు కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

మూసాపేటలో ఐదు దరఖాస్తులు..

మూసాపేట వార్డు కార్యాలయంలో కులగణనలో భాగంగా దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. కాని ప్రజల నుంచి మాత్రం స్పందన కల్పించడంలేదు. రెండో విడత సర్వేలో బుధవారం వరకు కేవలం 5 దరఖాస్తులు వచ్చాయి. అవి కూడా ఆన్‌లైన్‌లో రావడంతో ఎన్యూమరేటర్‌తో కలిసి వెళ్లి 5 దరఖాస్తుల వివరాలు సేకరించినట్లు మూసాపేట సీవో మురళి తెలిపారు. కూకట్‌పల్లి వార్డు కార్యాలయంలోనూ కులగణన దరఖాస్తులు స్వీకరణ కొనసాగిస్తున్నామని సీవో సుజాత తెలిపారు. బుధవారం వరకు రెండవ విడత కులగణన సర్వేలో 49 దరఖాస్తులు వచ్చినట్లు వార్డు అధికారులు తెలిపారు.



మూసాపేట వార్డు కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

మూడు విధాలుగా పేర్లు నమోదు చేసుకోవచ్చు

కులగణనలో పేర్లు నమోదు చేసుకోవాలంటే ప్రభుత్వం మూడు రకాలుగా అవకాశం కల్పించారు. టోల్ ఫ్రీ నంబర్ 040-21111111 కి ఉదయం 9 గంటల నుంచి 5 గంటల సమయంలో కాల్ చేయాలి. సర్వేకోసం నియమించిన ఎన్యూమనేటర్ కాల్‌చేసిన ఇంటికి వచ్చి సర్వే వివరాలు సేకరిస్తారు. జంటనగరాల్లో ఉన్న వార్డు కార్యాలయాలకు నేరుగా వెళ్లి సర్వే దరఖాస్తులో వివరాలు నమోదు చేసుకోవాలి. రెండు కాకుండా ఆన్‌లైన్‌లో **హెచ్‌టీపీపీ//ఎస్‌ఈఈఈపీసీఎస్ యూఆర్‌వీఈవై.** సీజీజీ.జీవోవీ.ఐఎన్ సైట్‌లోకి వెళ్లి దరఖాస్తు ఫారం డౌన్‌లోడ్ చేసుకోవాలి.

స్వల్ప అగ్ని ప్రమాదం



మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి) : కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్-2లోని మాన్యవర్ భవనంపై గురువారం రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. కామాక్షి సమేత ఏకాంబేశ్వరస్వామి ఆలయం వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా స్వామివార్ల ఉత్సవాల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చడంతో నిప్పురవ్వలు చెత్తాచెదారంపై పడటంతో మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన ఆ భవనంలోని ఉద్యోగులు మంటలపై నీళ్లు చల్లడంతో ఆరిపోయింది. ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగలేదని కూకట్‌పల్లి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జగన్ మోహన్ తెలిపారు.



మలబార్ నేషనల్ స్కాలర్‌షిప్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

విద్యాభివృద్ధితోనే ఆర్థికాభివృద్ధి

దుండిగల్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి) : మహిళా సాధికారితతోనే ఆర్థిక స్వాలంబన సాధ్యమవుతుందని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. బహాదూర్‌పల్లిలోని కెంఎం పాండు ఒకేషనల్ జూనియర్ కాలేజీలో మలబార్‌గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మలబార్ నేషనల్ స్కాలర్‌షిప్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం 337మంది విద్యార్థినీలకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున రూ.26.72 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన సాధనం విద్య అని, ఆడపిల్ల విద్యాభివృద్ధితోనే కుటుంబ ఆర్థిక స్వాలంబన లభిస్తుందని, ఆడపిల్ల విద్యాభివృద్ధికై మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ జోనల్ హెడ్ షబీబ్, మహ్మద్ ఇర్ఫాన్, శ్రీనివాస్, జోష్నారాణి, కాలేజీ ప్రిన్సిపల్ షేక్‌మహిమూన్, నాగేంద్ర రావు, వెంకటయ్య, నాయకులు మన్నె రాజు, నాగరాజు యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన పలు కాలనీల ప్రజలు

సమస్యలను పరిష్కరించేందుకు కృషి : ఎమ్మెల్సీ

దుండిగల్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ ఎమ్మెల్సీని శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన పలు శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమస్యలను పరిష్కరించాలని కోరారు.

శివరాత్రికి ఆలయాల ముస్తాబు

- ఏర్పాట్లు చేస్తున్న ఆలయాల నిర్వాహకులు
- 24 నుంచి 28 వరకు ఉత్సవాలు

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): కోరిన కోర్కెలు తీర్చే మహిమగల స్వామి సూరారం ఉమామహేశ్వరుడు. స్వామిని నమ్మి మొక్కితే అష్టైశ్వర్యాలతో తులతూగుతారన్న నమ్మకం భక్తుల్లో మెండుగా ఉంది. మహాశివరాత్రి పర్వదినానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని శివాలయాలు ముస్తాబవుతున్నాయి. ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. శివరాత్రిని పురస్కరించుకొని సూరారం ఉమామహేశ్వర ఆలయం, ఇదే కాకుండా టీఎస్ఐఐసీ కాలనీ, లక్ష్మీనగర్, చింతల్, జగద్గిరిగుట్ట, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల తదితర ప్రాంతాల్లో ఉన్న శివాలయాలు ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నాయి. సూరారం ఉమామహేశ్వరాలయం ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్‌గౌడ్ చేపడుతున్న ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ దేవాలయానికి ఓ ప్రత్యేకత ఉంది. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన సొరంగ మార్గం నుంచి గుట్టపై గల స్వామివారి గుడికి ద్వారం ఏర్పడటం విశేషం. స్వామిని దర్శించుకొనేందుకు భక్తులు ఏనుగు ముఖద్వారం గుండా స్వామివారి దర్శనానికి వెళ్తుంటారు.



ఉమామహేశ్వర ఆలయం

ఆలయ చరిత్ర

పూర్వం 200 వందల సంవత్సరాల క్రితం ఇక్కడ పెద్ద గుండు ఉండేది. దీనిని రక్తపుగుండుగా పిలిచేవారు. ఈ గుండుపై పిడుగు పడి రెండుగా విడిపోయి సొరంగం మార్గం ఏర్పడిందని, ఈ రక్తపు గుండు సొరంగమార్గం ముందు భాగం ఏనుగు తలను పోలిన ముఖ ద్వారంగా తీర్చిదిద్దారు. దీనిగుండా భక్తులు వెళ్లి ఈ సొరంగ మార్గం ద్వారా గుట్టపై అర్ధచంద్రాకారంలో ఉన్న ఉమామహేశ్వరుని దర్శించుకోవడానికి భక్తులు ఉత్సుకత చూపుతారు. స్వామివారి లింగాన్ని అతి పవిత్రంగా నర్మదానది నుంచి కింద పెట్టకుండా కాలితొడపై పెట్టుకొని తీసుకొచ్చి ఆలయంలో ప్రతిష్ఠించడం విశేషం. గుడి ముందుభాగాన ఉన్న రక్తపుగుండుపై త్రిముఖ ఆంజనేయస్వామి, వినాయకుడు, శివుడు ప్రతిమలు దర్శనం ఇస్తాయి.





రక్తపు గుండుపై నెలకొల్పిన త్రిముఖ ఉమామహేశ్వరుడు, ఏనుగు ముఖ ద్వారం

శివరాత్రి పూజలు

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమామహేశ్వర ఆలయంలో ఈ నెల 24 నుంచి 28వరకు శివరాత్రి ఉత్సవాలు జరుగుతాయని మదన్‌గౌడ్ తెలిపారు. 24న సోమవారం స్వామివారి కల్యాణ మహోత్సవం, 25న మంగళ రుద్రయాగం నిర్వహించనున్నారు. శివరాత్రి రోజు ఉదయం 4 గంటలకు అభిషేకం, 10కి పాలభిషేకం, 12గంటలకు చందన అభిషేకం, బస్మాభిషేకం, రాత్రి 11.30 నుంచి 12.30వరకు లింగోద్భవ మహాపూజ, రాత్రి 10గంటల నుంచి ఉదయం 5గంటల వరకు జాగరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. 27న 12.30కి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. 28న ఉదయం 5కి అభిషేకాలు, రాత్రి 8గంటలకు రాజోప్రచార సేవ, 9గంటలకు పవళిపు సేవ నిర్వహించనున్నామని తెలిపారు. ఉమామహేశ్వరుని దర్శించుకొనేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో సూరారం ప్రధాన రహదారి భక్తులతో సందడిగా మారుతుంది.



అర్ధచంద్రాకారంలో ఉన్న ఉమామహేశ్వరస్వామివారు

మహిమ గల స్వామి



శివరాత్రి ఉత్సవాలను ఇక్కడ అత్యంత వైభవంగా నిర్వహిస్తాం. కార్తీకమాసంలో నెలరోజులపాటు అత్యంత నిష్ఠతో పూజలు నిర్వహించడం జరుగుతుంది. నమ్మి మొక్కిన భక్తులకు కోర్కెలు తీర్చడంతో గుడి అనతికాలంలోనే ప్రసిద్ధి గాంచిందని దేవాలయ ధర్మకర్త ముద్దాపురం మదన్‌గౌడ్ తెలిపారు.

- ముద్దాపురం మదన్‌గౌడ్, దేవాలయ ధర్మకర్త

హైడ్రా కూల్చివేత.. బాధితుల ఆవేదన

- జేసీబీకి అడ్డుపడి హడావుడి చేసిన బాధితుడు
- విక్రేతలపై ఎందుకు చర్యలు తీసుకోరు

జీడిమెట్ల, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ మండలం జగద్గిరిగుట్ట భూదేవిహిల్స్ ప్రాంతంలోని పరికి చెరువు ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు తూతూ మంత్రంగా గురువారం కూల్చివేశారు. కొన్ని బేస్‌మెట్లు, ఒక స్లాబ్ కూల్చివేసి మమ అనిపించారు. కూకట్‌పల్లిలో నిర్మించిన అక్రమ నిర్మాణాల జోలికి వెళ్లకుండా వెళ్లిపోవడంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేశారు. జేసీబీ డ్రైవర్‌గా పనిచేస్తున్న డి.రవి అనే వ్యక్తికి చెందిన బేస్‌మెంట్ కూల్చివేయడంతో భార్య కుమారునితో వచ్చిన అతను జేసీబీ అడ్డంగా పడుకుని బోరున విలపించాడు. సంవత్సరం క్రితం రూ. 15 లక్షలతో 50 గజాలు బాలకృష్ణ అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేశానని, ఇప్పుడు కూలగొట్టి మా కుటుంబాన్ని రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. చెరువులు అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోకుండా తెలియక కొనుగోలు చేసిన మాలాంటి వారి ఇల్లు కూల్చివేయడం ఎంత వరకు సబబు అని స్థానిక మహిళలు పోలీసులను నిలదీశారు. రెవెన్యూ, జీహెచ్ఎంసీఅధికారులు పునాదులు వేయగానే వచ్చి లక్షల రూపాయాలు తీసుకునిపోతున్నారని వీరిపై ఎందుకు చర్యలు తీసుకోరని ప్రశ్నించారు. టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ విభాగంలో అధికారులు, సిబ్బంది మారక్తం పిండుకుని డబ్బులు తీసుకుంటున్నారని ఆరోపించారు. మొదట్లోనే ఇల్లు కట్టకుండా అడ్డుకుంటే మేము ఎందుకు కడతామని, కట్టిన తర్వాత కూల్చివేసి మా ఉసురు తీసుకుంటున్నారని అన్నారు. పరికిచెరువు ఎఫ్‌టీఎల్‌లో పెద్దపెద్ద అపార్టుమెంట్‌లు నిర్మించినా చర్యలు తీసుకోని అధికారులు పేదలపై జులుం చేస్తున్నారని అన్నారు. పేద ప్రజలను మోసంచేసి లక్షలరూపాయాలకు ప్లాట్లు విక్రయించిన వ్యక్తిపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. భారీబందో బస్తు మధ్య కూల్చివేతలు సాగాయి.



జేసీబి అడ్డంగా పడి రోధిస్తున్న బాధితుడు



బేసిమెంట్‌ను కూల్చివేసిన హడ్రా అధికారులు



పోలీసులను నిలదీస్తున్న మహిళలు



ట్రాలీలో పైకప్పు లేకుండా కంకర తీసుకువెళుతున్న ట్రాక్టర్

ట్రాఫిక్ పోలీసులకు ఇవి పట్టవా?

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి) : నిత్యం ట్రాఫిక్ పోలీసులు చలాన్లు విధించడంపై దృష్టి సారించడమే తప్ప ట్రాక్టర్ ట్రాలీలో కంకరను తరలించేటప్పుడు తాటిపత్రి కట్టుకొని వెళ్లాలని నిబంధనలు ఉన్నప్పటికీ కొంతమంది ట్రాక్టర్ల యజమానులు ఇష్టానుసారంగా రవాణా చేస్తున్నారు. తాటిపత్రి లేకపోవడంతో ట్రాక్టర్‌లో నుంచి కంకర రహదారిపై పడటం, ఇసుక రేణువులు ద్విచక్ర వాహనదారుల కళ్లలో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఇప్పటికైనా ఇలాంటి వాటిపై చర్యలు తీసు కోవాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.

క్రిప్టోకరెన్సీ పేరుతో మోసం

- ఒకరిని అరెస్టు చేసిన సైబరాబాద్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): టెలిగ్రామ్, వాట్సాప్ వేదికగా క్రిప్టోకరెన్సీ ట్రేడింగ్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం క్రిప్టో ఇన్వెస్ట్‌మెంట్ స్కీం కింద మోర్గాన్ స్టాన్‌లీ కంపెనీని అనుకరిస్తూ వైఎస్ఆర్ కడప జిల్లాకు చెందిన పత్తి మణికంఠ(22)తో పాటు హర్యానాకు చెందిన మరో వ్యక్తి మోసాలకు పాల్పడుతున్నారని నగరానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో గతేడాది ఆగస్టులో కేసు నమోదైంది. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన సైబర్ క్రైం పోలీసులు గురువారం పత్తి మణికంఠను అరెస్టు చేశారు. నిందితుడు టెలిగ్రామ్, వాట్సాప్‌యాప్‌ల ద్వారా పలువురితో పరిచయాలు పెంచుకొని క్రిప్టో ఇన్వెస్ట్‌మెంట్ స్కీం పెట్టుబడులు పెట్టాలని కోరారు. మోర్గాన్ స్టాన్లీ కంపెనీ వలే నటిస్తూ వారి విశ్వాసాన్ని పొందేందుకు చెల్లింపులు చేశారు. ఆ తర్వాత నుంచి చేయకపోవడంతో మోసపోయామని గుర్తించిన బాధితుల్లో ఒకరైన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈకేసులో బాధితుడు రూ.52లక్షల మేర మోసపోయినట్లు పోలీసులు తెలిపారు. కాగా ఈ కేసులో హర్యానాకు చెందిన మరో నిందితుడు పరారీలో ఉన్నాడని సైబర్ క్రైం పోలీసులు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న సాంబశివరావు

మత రాజకీయాలు చేస్తున్న మోదీ

- సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని

జీడిమెట్ల, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి) : భారతదేశాన్ని లూటీ చేస్తున్న ఆదానీపై అమెరికాలో నమోదైన అవినీతి, లంచం కేసు నుంచి తప్పించడానికే మోదీ ఇటీవల అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో సమావేశామయ్యారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కౌన్సిల్ సమావేశం షాపూర్‌నగర్ ఏఐటీయూసీ నాగేశ్వర రావు భవన్‌లో నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ అమెరికాలో భారతదేశ పౌరులకు సంకెళ్లు వేసి పంపిస్తుంటే, కనీసం ఖండించకుండా, ట్రంప్‌ని పొగడటం మోదీకే చెల్లించదన్నారు. మోడీ విధానాల వల్ల భారతీయులకు అవమానకరంగా మారిందని, దేశంలో మోడీ మత రాజకీయాల వల్ల ప్రజల మధ్య విద్వేషాలు పెరిగిపోయాయని ధ్వజమెత్తారు. అలాగే కేసీఆర్ కమ్యూనిస్టుల గురించి మాట్లాడడం సిగ్గు చేటని, ఫామ్‌హౌస్‌లో ఉండి ప్రజాస్వామ్యంపై చిత్తశుద్ధి లేని కేసీఆర్ తన రాజకీయాల గురించి మాట్లాడుకోవాలి గాని కమ్యూనిస్టుల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీఎస్ బోసు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసూఫ్, జిల్లా కార్యదర్శి సాయిలు, మాజీ కౌన్సిలర్ ఏసురత్నం, దామోదర్ రెడ్డి, హరినాదరావు, స్వామి, శంకర్, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గాజులరామారం, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం విద్యుత్ సబ్‌స్టేషన్ 11 కేవీ ఉషోదయ, శ్రీరామ్‌నగర్ ఫీడర్‌ల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 వరకు శ్రీరామ్‌నగర్, భాస్కరబస్తీ, పోచమ్మ టెంపుల్, బేకరిగడ్డ, ఎన్టీఆర్‌నగర్; మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు గాజులరామారం గ్రామం, శివసాయిహిల్స్, దేవేందర్‌నగర్, బతుకమ్మబండ, నర్సింహబస్తీ, పోచమ్మబస్తీ, కట్టమైసమ్మబస్తీ, వీనస్ రాక్ ఎన్‌క్లేవ్, ఆర్‌వీఎస్ఆర్‌నగర్, ఎంఆర్‌ఓ ఆఫీస్‌లైన్‌ల్లో విద్యుత్‌ను నిలిపి వేస్తున్నట్లు ఏఈ చైతన్య భార్గవ్ తెలిపారు.

డీసీఎం ఢీకొని వ్యక్తి మృతి



ఎల్లాదాస్ (ఫైల్)

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి) : నిర్లక్ష్యంగా డీసీఎంను నడిపి ద్విచక్ర వాహనదారుడ్ని ఢీకొట్టడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసుల వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా, అందోల్ మండలం జోగిపేట గ్రామానికి చెందిన గంజి ఎల్లాదాస్(41) బతుకుదెరువు కోసం వలసవచ్చి నగర శివారులోని మేడ్చల్ జిల్లా, కండ్లకొయ్యలో కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటూ వ్యాపారం చేస్తుంటాడు. గురువారం ఎల్లదాస్ ద్విచక్రవాహనంపై మేడ్చల్ నుంచి కొంపల్లి వైపు వస్తుండగా మార్గమధ్యలో రాజరాజేశ్వరి దేవాలయ సమీపంలో డీసీఎం డ్రైవర్ అతివేగంగా నడుపుతూ వెనుక నుంచి ఢీకొట్టాడు. దీంతో ఎల్లదాస్ తలకు, నడుముకు బలమైన గాయాలు కావడంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



మాజీ ఎమ్మెల్యేను కలసిన లేబర్ సెల్ ఉపేందర్‌రెడ్డి, గోపాల్‌ముదిరాజ్

కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తాం

నిజాంపేట్/పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 20(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శిగా కర్కల ఉపేందర్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ లేబర్‌సెల్ అధ్యక్షులుగా కావలి గోపాల్ ముదిరాజ్‌లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంతరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, తెలంగాణ విద్యాశాఖ బోర్డు మెంబర్ కందడి జోస్న శివారెడ్డిలను గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి, గోపాల్‌ముదిరాజ్‌లు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి పురపాలకసంఘం పట్టణ అధ్యక్షులు బి. ప్రశాంత్‌గౌడ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కందడి సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జి. దేవేందర్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్‌రెడ్డి, జయభేరి గోపాల్ రెడ్డి, అశోక్‌రెడ్డి, కావలి నవీన్‌లు పాల్గొన్నారు.



కళ్లద్దాలను పంపిణీ చేస్తున్న లైన్స్ క్లబ్ ప్రతినిధి వెంకట్ రాజ్యం

వృద్ధులకు కళ్లద్దాలు పంపిణీ

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఇటీవల కంటివైద్య శిబిరాన్ని లైన్స్ క్లబ్ ఆఫ్ జీడిమెట్ల సహకారంతో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు నిర్వహించారు. అందులో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించి కంటి చూపు సరిగా లేనివారికి గురువారం కమ్యూనిటీ హాల్‌లో లైన్స్ క్లబ్ ప్రతినిధులు వెంకట్రాజ్యం, గుప్త, స్వామివివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులతో కలసి 60మందికి కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సంఘం అధ్యక్షుడు జల్దా లక్ష్మీనాథ్, శ్రీనివాస్, తిమ్మయ్య, నవీన్, రాజిరెడ్డిలు పాల్గొన్నారు.



విద్యుత్ స్తంభానికి అల్లుకుపోయిన చెట్టు తీగలు

అల్లుకుపోయిన తీగలను తొలగించరా?

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ అధికారులు చెట్టు కొమ్మలను తొలగించేందుకు కరెంట్ నిలిపివేస్తున్నామని ముందుగానే ప్రకటిస్తారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీనగర్ పారిశ్రామికవాడలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఉన్న విద్యుత్ స్తంభానికి చెట్టు తీగలు అల్లుకుపోయాయి. వేపచెట్టు కొమ్మలకు విద్యుత్ తీగలు తగిలి మంటలు వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి అల్లుకుపోయిన చెట్టు తీగలే నిదర్శనం.

రంగస్థల యువ పురస్కార

దరఖాస్తులకు ఆహ్వానం

నిజాంపేట్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లి పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయంలో జెఎల్ నర్సింహారావు పేరు మీద యువ పురస్కారం జరుగుతుంది. ఇందుకోసం దరఖాస్తులను మార్చి 10 వరకు స్వీకరిస్తామని విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ తెలిపారు. ప్రతీ సంవత్సరం రంగస్థలం కళల శాఖ మార్చి 27న ప్రపంచ రంగస్థల దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా వివిధ రంగాల్లో నటన, దర్శకత్వం, మేకప్, లైటింగ్, సెట్, ఇతర సాంకేతిక అంశాల్లో రాణిస్తున్న 35 సంవత్సరాల లోపు యువతీ, యువకులు ఈ పురస్కారానికి దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన ప్రకటనలో తెలిపారు.

అప్రకటిత విద్యుత్ కోతలతో ఇక్కట్లు



ఓ షాపులో విద్యుత్ లేని కారణంగా ఫ్రిజ్‌లో విరిగిపోయిన పాలు



ఉక్కపోతను తట్టుకోలేక బయట కూర్చుని గాలి విసురుకొంటున్న యువతి

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): విద్యుత్ అధికారుల కార్యాచరణ లోపం, ముందస్తు సమాచారం ఇవ్వకుండానే రోజుల తరబడి ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల కోసమని విద్యుత్ నిలిపివేస్తుండటంతో వినియోగదారులు లబోదిబోమంటున్నారు.

పెరిగిన ఎండల తీవ్రతతో ఉక్కపోత కారణంగా ఇళ్లలో ఒక్క క్షణం ఉండలేని దుస్థితి నెలకొంది. గాజులరామారం డివిజన్ హెచ్ఏఎల్‌కాలనీ నుంచి ఆదర్శనగర్ వెళ్ళే 33కేవి విద్యుత్ లైన్, హెచ్ఏఎల్‌కాలనీలోని పారడైస్ ఫంక్షన్‌హాల్ సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల కారణంగా బుధవారం, గురువారం రెండురోజులు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేశారు.దీంతో ఆదర్శనగర్, హెచ్ఏఎల్ నాలుగు కాలనీల ప్రజలు విద్యుత్ లేక ఇక్కట్లు పడుతున్నారు. సంబంధిత అధికారులు ముందస్తుగా ఎటువంటి సమాచారం లేకుండా పనులు నిర్వహిస్తుండటంతో ప్రజలు ఉక్కపోతతో అల్లాడుతున్నారు. దీంతో దుకాణదారులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారు. అమ్మకానికి పాలు విద్యుత్ లేకపోవడంతో విరిగిపోతున్నాయని వాపోతున్నారు. అధికారుల అనాలోచన చర్యలతో ప్రజలు అవస్థలు తప్పడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మరమ్మతులు నిర్వహించేందుకు ముందస్తు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు.



కాలనీ సమస్యలపై ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేస్తున్న ఆదిత్యనగర్ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానికులు

ఆదిత్యనగర్ సమస్యల పరిష్కారానికి కృషి

హైదర్‌నగర్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ ఆదిత్యనగర్ కాలనీ వాసులు స్థానిక సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై గురువారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని కలిసి స్థానికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యలు పరిశీలిస్తామని, అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న, చేయాల్సిన అభివృద్ధి పనులను సైతం పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, ఆదిత్యనగర్ కాలనీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాసీం, వైస్ ప్రెసిడెంట్ లియాకత్, సెక్రటరీ మొయిజ్, బాబుమియా, మహ్మద్ అమీర్, అష్రాఫ్, ఫజల్, అస్లాం, కాలనీ వాసులు పాల్గొన్నారు.



ఇంద్రజిత్ గుప్తా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఏఐటీయూసీ మాజీ కార్యదర్శి బి.విజయలక్ష్మి, ఫౌండేషన్ ప్రతినిధులు

సీఆర్ ఫౌండేషన్‌లో ఇంద్రజిత్‌గుప్తాకు నివాళి

మియాపూర్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు ఇంద్రజిత్ గుప్తా వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఏఐటీయూసీ మాజీ కార్యదర్శి బి.విజయలక్ష్మి, ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి ఇంద్రజిత్ గుప్తా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంద్రజిత్‌గుప్తా ఉత్తమ పార్లమెంటేరియన్, భారత కమ్యూనిస్టు పార్టీకి ప్రధాన కార్యదర్శిగా, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో సీఆర్ ఫౌండేషన్ ట్రెజరర్ చెన్నకేశవరావు, పాలిక్లినిక్ డైరెక్టర్ డాక్టర్ కునంనేని రజనీ, మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ జ్యోసబట్ల కల్పన, కనపర్తి జ్యోత్స్న, వృద్ధాశ్రమ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు కొండాపూర్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మియాపూర్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్‌లో శుక్రవారం రూ.11.55 కోట్లతో చేపట్టనున్న వరదనీటి కాలువ పనులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేయనున్నారు. గఫూర్‌నగర్ కాలనీ నుంచి దుర్గంచెరువు వరకు ఆర్‌సీసీ బాక్స్‌డ్రైన్ నిర్మాణం చేయనున్నారు.

భవానీశంకరాలయంలో ప్రత్యేక పూజలు



చందానగర్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): చందానగర్ వేంకటేశ్వరస్వామి ఆల య సమూదాయంలోని భవానీశంకర ఆల యం 25వ శివోత్సవ వేడుకలు 5 రోజుల నుంచి వైభోపేతంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా గురువారం భక్తులు విశేష పూజలలు చేశారు. భవానీ అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, వివిధ రకాల పుష్పలతో మహా పుష్పయాగం, తీర్థప్రసాదాలు అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం పుష్పక వాహనసేవ తదితర పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో అలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు తదితరులు ఉన్నారు.

ఆదాయపు పన్ను పరిష్కార వేదిక

చందానగర్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్ పరిధిలో ఆదాయపు పన్ను చెల్లించే వారికి ఇబ్బందులు లేకుండా ఆదాయపు పన్ను పరిష్కర వేదికను ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు చందానగర్ సర్కిల్ కార్యాలంలో నిర్వహిస్తున్నామని చందానగర్ సర్కిల్-21 ఉప కమిషనర్ మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోని లబ్ధి పొందాలని సూచించారు. అలాగే పన్ను చెల్లింపులో ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పరిష్కరం చేసుకునే వెసులుబాటుకు అవకాశం ఉందని తెలిపారు.

యువకుడి అదృశ్యం

హైదర్‌నగర్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన ఓ వివాహిత కోసం కూకట్‌పల్లికి చెందిన ఓ యువకుడు ఇల్లు విడిచి వెళ్లిన ఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ ఫేజ్-4 బస్తీరాం కుమావత్ అనే వ్యక్తి తన కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. వీరి రెండవ కుమారుడు పవన్‌కుమావత్(21) ఈ నెల 6న ఇల్లు విడిచి వెళ్లాడు. ఇల్లు విడిచి వెళ్లిన రెండురోజుల తర్వాత కుటుంబ సభ్యులకు ఫోన్‌చేసి తనకు ఆరోగ్యం సరిగ్గా లేదని, పూణే నగరానికి దగ్గరలో గుర్తుతెలియని ప్రదేశంలో ఉన్నానని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. దీంతో తండ్రి బస్తీరాం కుమావత్ కొడుకు స్నేహితులు వద్ద విచారించాడు. పవన్‌కు ఇటీవల ఇన్‌స్టాగ్రామంలో ఓ వివాహితతో పరిచయం ఏర్పడిందని ఆమెకు ఓ కుమారుడు సైతం ఉన్నాడని, ఆ మహిళ కారణంగానే తమ కుమారుడు ఇల్లు విడిచి వెళ్లాడని తెలుసుకున్నారు. తమ కుమారుడి కోసం ఫోన్ చేసిన ప్రతిసారి సదరు మహిళ ఫోన్ అన్సర్ చేసి తమకు ఫోన్ చేయ్యవద్దని ఫోన్ చేస్తే పవన్‌ను చంపి తాను చస్తానని బెదిరిస్తుందని బస్తీరామ్ గురువారం కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత ఆత్మహత్య



దీపిక (ఫైల్)

హైదర్‌నగర్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): వరకట్న వేధింపులు తాళలేక ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన అప్పాల వేణుగోపాల్‌తో హనుమకొండకు చెందిన కొసనం దీపిక(27)కు 2019లో పెద్దలు వివాహం జరిపించారు. ప్రస్తుతం వీరు తమ 13 నెలల కుమారుడితో కలిసి నిజాంపేట రోడ్డులోని నాగార్జున హోమ్స్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. వివాహమైన ఏడాది నుంచే దంపతుల మధ్య తరుచూ గొడవలు జరిగేవి. వివాహ సమయంలో వ్యాపారం చేసిన వేణుగోపాల్ తర్వాత ఏ పని చేయకుండా దీపికను వేధించాడని దీపికా తల్లిదండ్రులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మంగళవారం వేణుగోపాల్ బయటకు వెళ్లిన సమయంలో తలుపులు వేసుకున్న దీపిక సాయంత్రం ఆమె సోదరుడు తన చెక్‌బుక్ కోసం వచ్చి తలుపు కొట్టగా గది లోపల నుంచి పిల్లవాడు ఏడుస్తున్నట్లు చప్పుడు తప్ప మరే స్పందన లేక పోవడంతో తలుపులు పగలగొట్టి చూసే సరికి దీపిక బెడ్‌రూంలో చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని కనిపించింది. వెంటనే కేపీహెచ్‌బీ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారు సంఘటన స్థలాన్ని చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. తమ కుమార్తెను అదనపు కట్నం కోసం వేణుగోపాల్ తరుచూ వేధించడంతోనే ఆత్మహత్యకు పాల్పడిందని దీపిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. గురువారం నిందితుడు వేణుగోపాల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.



కూకట్‌పల్లి నల్లచెరువులో మోటార్లతో తరలిస్తున్న నీరు



నీళ్లు లేక వెలవెల బోతున్న కూకట్‌పల్లి నల్లచెరువు

మరో ట్యాంక్‌బండ్‌లా తీర్చిదిద్దేలా

చెరువుల సుందరీకరణలో భాగంగా కూకట్‌పల్లి నల్లచెరువులో పనులు కొనసాగుతున్నాయి. చెరువులో ఉన్న నీటిని పూర్తిగా తొలగించి అందులో ఉన్న పూడిక మట్టిని తరలిస్తాం. చెరువు చుట్టు కట్టనిర్మాణం చేపట్టి మరో ట్యాంక్‌బండ్‌లా చెరువు సుందరీకరణకు కృషిచేస్తాం. హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ, జలమండలి, హైడ్రా అధికారుల సమన్వయంతో పనులు కొనసాగుతాయి.

- ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణ, కూకట్‌పల్లి

నల్లచెరువు సుందరీకరణకు శ్రీకారం..

- మోటార్లతో నీటిని తరలిస్తున్న అధికారులు
- పట్టాదారులను గుర్తించే పనిలో రెవెన్యూ అధికారులు
- హైడ్రా అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతున్న పనులు

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): హైడ్రా ఈ పేరు చెబితేతే అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. గతంలో చెరువు శిఖం భూములు... ప్రభుత్వ భూములు ఏవైన సరే అలవోకగా నిర్మాణాలు చేపట్టి అమాయకులు కట్టబెట్టి కోట్లు గడించేవారు. కొంతకాలంగా హైడ్రా అధికారులు చెరువుల సుందరీకరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

చెరువుల అభివృద్ధిపై హైడ్రా దృష్టి

చెరువులు, కుంటలు పరిరక్షించే బాధ్యతలు చేపట్టిన హైడ్రా అధికారులు చెరువుల అభివృధిపై ప్రత్యేక దృష్టి సారించారు. హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ అధికారులు చెరువుల నిర్వహణ, చెరువుల పూడికతీత, ఫెన్సింగ్ పనులు చూస్తుండగా ఇరిగేషన్ అధికారులు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లు గుర్తించేపనిలో నిమగ్నమైనారు. మరోవైపు చెరువు శిఖంలో ఉన్న పట్టాదారులను గుర్తించే పనిలో రెవెన్యూ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. చెరువులో మురికినీరు కలవకుండా జలమండలి అధికారులు మురికినీరు నాలాలోకి మళ్లిస్తున్నారు

మోటార్లతో నీరు తరలింపు..

కొద్ది రోజుల నుంచే నల్ల చెరువులో అధికారులు నీటిని మోటార్లతో తరలించే పనిలో అధికారులు నిమగ్నమైనారు. 5 మోటార్‌లతో చెరువులో ఉన్న నీటిని సమీపంలో ఉన్న మ్యాన్‌హోల్‌లకు నీటిని తరలిస్తున్నారు. మరో రెండు మూడు రోజుల పాటు నీటి తొలగింపు పనులు కొనసాగుతాయనీ సంబంధిత అధికారుల ధ్రువీకరించారు.

100కు పైగా పట్టాదారులు

కూకట్‌పల్లి నల్లచెరువులో సర్వే పనులు కొనసాగుతున్నాయి. కొద్ది రోజులుగా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లకు సంబంధించిన సర్వే చేశాం. 7.33 ఎకరాలలో చెరువు విస్తరించి ఉంది. శిఖంలో సుమారు 100 వరకు పట్టాదారులు ఉన్నట్లు ఇప్పటికే గుర్తించాం. పూర్తి వివరాలు త్వరలో అందజేస్తాం.

- సర్వేయర్ పునర్వసు



వివరాలు సేకరిస్తున్న రెవిన్యూ అధికారులు (ఫైల్)

సీజ్ చేసినా డోంట్ కేర్

- అక్రమ నిర్మాణం అంటూ సీజ్
- సీజ్ తొలగించి నిర్మాణం పూర్తి
- అధికారుల చర్యలు శూన్యం

హైదర్‌నగర్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.. నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామని జీహెచ్‌ఎంసీ, టౌన్‌ప్లానింగ్ అధికారులు నిత్యం చెప్పేమాట. కానీ కొన్నిచోట్ల ఎలాంటి అనుమతులు లేకపోయినా చర్యలు తీసుకోకుండా నోటీసులు ఇచ్చి స్థానికుల ఫిర్యాదు మేరకు సదరు భవనాన్ని సీజ్‌చేసి మమ అనిపించుకుంటున్నారు. కొన్ని రోజుల తర్వాత నిర్మాణ దారులు సీజ్ చేసిన రిబ్బన్లు తొలగించి నిర్మాణం పూర్తిచేసి రంగులు సైతం వేశారు. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్ మధ్యలో హెచ్‌ఎంటీహిల్స్‌లో ఓ నిర్మాణ దారుడు నిర్మించిన భవనాన్ని సీజ్ చేసినా దాన్ని తీసివేసి నిర్మాణాన్ని పూర్తిచేశారు. హెచ్‌ఎంటీహిల్స్ ప్లాట్ నంబర్ 634లో సుమారు 300 గజాలకు పైగా స్థలంలో ఓ నిర్మాణ దారుడు నిర్మాణం చేపట్టారు. ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్లలోని రెండు కాలనీల మధ్య స్థలం కావడంతో అక్కడ కొంత మిగులుగా ఉన్న స్థలాన్ని కూడా కలుపుకుని నిర్మాణం ప్రారంభించారు. సదరు ప్లాట్ స్థలం కంటే ఎక్కువ స్థలం ఉండటంతో అనుమతులు రావని నిర్ధారించుకుని నిర్మాణ దారుడు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్మాణం ప్రారంభించారు. అనుమతులు లేని కారణంగా నిర్మాణం చేస్తునందుకు అధికారులు సీజ్ చేశారు. కానీ పోస్టర్ రిబ్బలను తొలగించి నిర్మాణ దారుడు ప్రస్తుతం భవన నిర్మాణం పూర్తిచేశారు. అన్ని అనుమతులు తీసుకుని నిర్మాణం పూర్తి చేస్తున్నా సెట్‌బ్యాక్ పేరుతో ఇబ్బందులు పెట్టే అధికారులకు ఈ నిర్మాణం కనిపించడం లేదా అని పలువురు ప్రశిస్తున్నారు. జీహెచ్‌ఎంసీ ఆదాయానికి భారీగా గండికొడుతున్నపట్టికీ అధికారులు పట్టించుకోక పోవడం అనుమానాలు తావిస్తుంది. సీజ్ చేసిన వాటిని తొలగించి నిర్మాణాలు చేస్తే జీహెచ్‌ఎంసీ అధికారులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తారు. కానీ ఈ నిర్మాణం పూర్తి అవుతున్నా అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని కాలనీ వాసులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



సీజ్ చేసిన భవనం, పూర్తయిన భవనం

గంజాయి సేవిస్తూ పట్టుబడిన ముఠా

- డ్రగ్స్ పరీక్షల్లో పాజిటీవ్‌గా నిర్ధారణ
- ఒక మహిళ, నలుగురు నిందితుల అరెస్టు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లో మిట్ట మధ్యాహ్నం గంజాయి సేవిస్తున్న ముఠాను మాదాపూర్ పోలీసులు పట్టుకున్నారు. ఒక మహిళ సహా.. ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారికి డ్రగ్స్ కిట్స్‌తో పరీక్షలు నిర్వహించగా పాజిటీవ్ వచ్చింది. దాంతో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఖానామెట్‌లోని జీఆర్‌సీ (జి.రామచంద్రారెడ్డి) రెసిడెన్సీలో నివాసం ఉంటున్న అక్కిరెడ్డి వెంకటేశ్ తన స్నేహితులతో కలిసి గంజాయి సేవిస్తున్నట్లు పోలీసులకు మధ్యాహ్నం సమాచారం అందింది. దాంతో ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం రంగంలోకి దిగి నిందితులు అక్కిరెడ్డి వెంకటేష్, పి. విజయరెడ్డి, ఎం.రాహుల్, ఎస్.శివకుమార్, ప్రియాంకరెడ్డిలను అదుపదులోకి తీసుకున్నారు. వారికి డ్రగ్స్ కిట్స్‌తో యూరిన్ పరీక్షలు నిర్వహించగా గంజాయి తీసుకున్నట్లు తేలింది. దాంతో వారిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. నిందితులందరూ నిజామాబాద్‌కు చెందిన వ్యక్తులు కాగా.. వారితో పట్టుబడ్డ మహిళ ప్రియాంకరెడ్డిది హైదరాబాద్‌గా గుర్తించామన్నారు. వారికి గంజాయి విక్రయించిన నిందితులు ఎవరు..? ఎక్కడి నుంచి గంజాయి తెస్తున్నారు..? ఎంతకాలంగా ఈ ముఠాకు విక్రయిస్తున్నారు..? వీరితో పాటు ఈ ముఠాలో ఇంకా ఎంత మంది ఉన్నారు..? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు. ప్రియాంకరెడ్డి గతంలోనూ గచ్చిబౌలి పరిధిలో డ్రగ్స్ తీసుకుంటూ ఎస్‌వోటి పోలీసులకు చిక్కినట్లు తెలిసింది. ఆర్కిటెక్చర్‌గా చేస్తున్న ఆమె అప్పట్లో కొరియోగ్రాఫర్, వారి స్నేహితులతో కలిసి ఎండీఎంఏ డ్రగ్స్ తీసుకుంటుండగా.. సైబరాబాద్ ఎస్‌వోటి, గచ్చిబౌలి పోలీసులు గతేడాది డిసెంబర్‌లో అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. కాగా.. ఇప్పుడు గంజాయి తీసుకుంటూ మాదాపూర్ చిక్కి అరెస్టయినట్లు ఆమె అని పోలీసులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

కులగణనకు స్పందన కరువు

- వార్డు కార్యాలయాల్లో స్వీకరిస్తున్న దరఖాస్తులు

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): కులగణనలో చాల ఇళ్లలో సర్వే నిర్వహించలేదని ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రెండో విడత కులగణనకు అవకాశం కల్పించింది. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రెండో విడత కులగణన రాష్ట్ర మంతటా ప్రారంభించిన సంగతి తెలిసిందే. కూకట్‌పల్లి పరిధిలోని కూకట్‌పల్లి, మూసాపేట డివిజన్ పరిధిలో కులగణనకు మాత్రం జనాలు పెద్దగా స్పందించడం లేదు. దీనికి తోడు మున్సిపల్ అధికారులు బీసీ కులగణనపై ప్రజలకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమైయ్యారంటూ పలువురు గగ్గోలు పెడుతున్నారు. మొదటిసారి నిర్వహించిన కులగణన సర్వేలో ఇళ్లలకు తాళాలు వేసి ఉన్న ఇళ్ల, సర్వేలో తమ వ్యక్తిగత సమాచారం ఇవ్వడానికి ఆసక్తి లేని వారి ఇళ్లలో సర్వే చేయాడానికి ప్రభుత్వం మరో మారు అవకాశం కల్పించింది.

మూసాపేట వార్డు కార్యాలయంలో కులగణనలో భాగంగా దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. కాని ప్రజల నుంచి మాత్రం స్పందన కల్పించడంలేదు. రెండో విడత సర్వేలో బుధవారం వరకు కేవలం 5 దరఖాస్తులు వచ్చాయి. అవి కూడా ఆన్‌లైన్‌లో రావడంతో ఎన్యూమరేటర్‌తో కలిసి వెళ్లి 5 దరఖాస్తుల వివరాలు సేకరించినట్లు మూసాపేట సీవో మురళి తెలిపారు. కూకట్‌పల్లి వార్డు కార్యాలయంలోనూ కులగణన దరఖఖాస్తులు స్వీకరణ కొనసాగిస్తున్నామని సీవో సుజాత తెలిపారు. బుధవారం వరకు రెండవ విడత కులగణన సర్వేలో 49 దరఖాస్తులు వచ్చినట్లు వార్డు అధికారులు తెలిపారు.



కూకట్‌పల్లి వార్డు కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



మూసాపేట వార్డు కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

మూడు విధాలుగా నమోదు చేసుకోవచ్చు

కులగణనలో పేర్లు నమోదు చేసుకోవాలంటే ప్రభుత్వం మూడు రకాలుగా అవకాశం కల్పించారు. టోల్ ఫ్రీ నంబర్ 040-21111111 కి ఉదయం 9 గంటల నుంచి 5 గంటల సమయంలో కాల్ చేయాలి. సర్వేకోసం నియమించిన ఎన్యూమనేటర్ కాల్‌చేసిన ఇంటికి వచ్చి సర్వే వివరాలు సేకరిస్తారు. జంటనగరాల్లో ఉన్న వార్డు కార్యాలయాలకు నేరుగా వెళ్లి సర్వే దరఖాస్తులో వివరాలు నమోదు చేసుకోవాలి. రెండు కాకుండా ఆన్‌లైన్‌లో **హెచ్‌టీటీపీ//ఎస్‌ఈఈఈపీసీఎస్‌యూఆర్‌వీఈవై.** సీజీజీ.జీవోవీ.ఐఎన్ సైట్‌లోకి వెళ్లి దరఖాస్తు ఫారం డౌన్‌లోడ్ చేసుకోవాలి.



గవర్నర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న అతిధి సయోగ్ సమిట్ నాయకులు

గవర్నర్‌ను కలిసిన అతిధి సయోగ్ సమ్మిట్ నాయకులు

చందానగర్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): సయోగ్ సమిట్ నాయకులు రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మను గురువారం రాజ్‌భవన్‌లో అతిధి సయోగ్ సమ్మిట్ రంగారెడ్డి జిల్లా ఆధ్యక్షుడు అజిత్‌కుమార్ ఆధ్వర్యంలో కలిశారు. జిల్లాలో అతిధి సయోగ్ సమ్మిట్ చేస్తున్న సేవలను వివరించారు. అనంతరం గవర్నర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి త్రిపతి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు ప్రతాప్‌సింగ్, వెంకట్‌రమణయ్య, రాజు, ప్రవీన్‌కుమార్, రాజేష్‌శెట్టి తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మోటూరి నారాయణరావు

ఘనంగా రచయితల సంఘం వార్షికోత్సవం


చందానగర్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి రచయితల సంఘం మొదటి వార్షికోత్సవం ఆ సంఘ ఆధ్యక్షుడు మోటూరి నారాయణ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం చందానగర్ సరస్వతీ విద్యామందిర్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగింది. సమావేశానికి పలు మండలాలకు చెందిన కవులు తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు కవితలు చదివారు. నారాయణరావు మాట్లాడుతూ కవిత్వం ద్వారా సమాజంలో మార్పుల తేవడానికి కవితలలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. తెలుగు భాష ప్రాధాన్యతను పెంచేందుకు కవులు కృషి చేయాలన్నారు. గత సంవత్సరంలో ప్రారంభించిన సంఘం భాష అభివృద్ధి కోసం కృషి చేశామన్నారు. కార్యక్రమంలో కవులు తదితరులు ఉన్నారు.

క్రిప్టోకరెన్సీ పేరుతో మోసం

- ఒకరిని అరెస్టు చేసిన సైబరాబాద్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): టెలిగ్రామ్, వాట్సాప్ వేదికగా క్రిప్టోకరెన్సీ ట్రేడింగ్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం క్రిప్టో ఇన్వెస్ట్‌మెంట్ స్కీం కింద మోర్గాన్ స్టాన్లీ కంపెనీని అనుకరిస్తూ వైఎస్ఆర్ కడప జిల్లాకు చెందిన పత్తి మణికంఠ (22)తో పాటు హరియణాకు చెందిన మరో వ్యక్తి మోసాలకు పాల్పడుతున్నారని నగరానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో గతేడాది ఆగస్టులో కేసు నమోదైంది. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన సైబర్ క్రైం పోలీసులు గురువారం పత్తి మణికంఠను అరెస్టు చేశారు. నిందితుడు టెలిగ్రామ్, వాట్సాప్ యాప్‌ల ద్వారా పలువురితో పరిచయాలు పెంచుకొని క్రిప్టో ఇన్వెస్ట్‌మెంట్ స్కీం పెట్టుబడులు పెట్టాలని కోరారు. మోర్గాన్ స్టాన్లీ కంపెనీ వలే నటిస్తూ వారి విశ్వాసాన్ని పొందేందుకు చెల్లింపులు చేశారు. ఆ తర్వాత నుంచి చేయకపోవడంతో మోసపోయామని గుర్తించిన బాధితుల్లో ఒకరైన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో బాధితుడు రూ.52 లక్షల మేర మోసపోయినట్లు పోలీసులు తెలిపారు. కేసులో హరియణాకు చెందిన మరో నిందితుడు పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు.

రేపటి నుంచి ఎకో టూరిజం కార్యక్రమాలు



ఏకో టూరిజంలో పాల్గొన్న ఔత్సాహికులు

గచ్చిబౌలి, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఈ నెల 22 నుంచి మార్చి 30 వరకు ప్రతి వీకెండ్ శనివారం, ఆదివారం ఏకో టూరిజం కార్యక్రమాలు రూపొందించింది. ఇందులో భాగంగా ఉదయం 6.30 నుంచి 9.30 గంటల వరకు ట్రెకింగ్, నేచర్ ట్రయల్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలో ఏకో టూరిజాన్ని ప్రోత్సహించేందుకు గాను ప్రజల్లో అడవులు, జంతువులు, పక్షులపట్ల అవగాహన కల్పించే దిశగా తెలంగాణ అటవి అభివృద్ధి సంస్థ డెక్కన్‌వుడ్స్ ట్రయల్స్ పేరుతో ప్రతీ శనివారం, ఆదివారం అనేక కార్యక్రమాలు రూపొందించినట్లు ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రంజిత్‌నాయక్ తెలిపారు. ఆసక్తిగల వారు 9493549399, 93463 64583 సంప్రదించవచ్చన్నారు.